

# బాలబంధు బి.వి. నరసింహారావు

## సంపూర్ణ రచనల సంకలనాలు

2

• కథలు • గేయాలు • గేయనాటికలు

రెండవ భాగము

# కథలు
# గేయాలు
# గేయనాటికలు

**బాలబంధు బి.వి. నరసింహారావు**

సంపూర్ణ రచనలు (మూడు భాగాలు)

బి.వి. శతజయంతి సంచికలు, ఆగస్టు 15, 2013

కవర్ డిజైన్ : ఎ. గిరిధర్

ప్రతులు : 1500

ప్రచురణ :
దేవినేని సీతారావమ్మ ఫౌండేషన్,
**తెన్నేరు - 521 260,** కృష్ణాజిల్లా

ప్రతులకు :
సాహితీమిత్రులు
Regd. No. 48/2012/IV విజయవాడ.
28-10-26/1, అరండేల్‌పేట
విజయవాడ - 520 002,
ఫోన్ : 0866 2433359

బుక్ మేకింగ్ :
శ్రీశ్రీ ప్రింటర్స్,
విజయవాడ, 9490634849

విడిప్రతి : ₹ 200
మూడు భాగాలు : ₹ 500

# ముందుమాట

బాలబంధు బి.వి. సమగ్ర సాహిత్యం ముద్రించాలనే ప్రయత్నంలో వారి జీవన రేఖలు, గేయాలు, కథలు, వ్యాకరణం అన్నీ కలిపి 30పైగా ఉన్నట్లు తెలుసుకొని, ప్రయత్నం చేయగా మూడు రచనలు మున్నీగీతాలు, ఋతురాణి, ముద్దుబిడ్డల కథలు తప్ప మిగతావన్ని అందుబాటులోకి వచ్చాయి. అన్నీ కలిపి ఒకే పుస్తకం వేసే కన్నా వీటిని చదువుకునే వీలుగా మూడు భాగాలుగా విభజించాము.

*మొదటి భాగము :* **జీవనరేఖలు, బి.వి. వ్యాసాలు, బివి గురించి మిత్రుల క్రొత్త వ్యాసాలు చలంతో లేఖలు** (సంజీవదేవ్ గారి ముందు మాట),

*రెండవ భాగము :* **కథలు, గేయాలు, గేయ నాటికలు**

*మూడవ భాగము :* **బాల వాఙ్మయం, పద విపంచి, ఆంధ్రపదావళి, అమృతాంశువులు**

సమగ్ర సాహిత్యంలో కొన్ని మరీ వ్యక్తిగతంగా ఉన్న భాగాలను తొలగించటం జరిగింది. బి.వి. కొంత గ్రాంధిక, కొంత వ్యావహారిక భాషలో రచించారు. ఇప్పటి తరాలకు అర్థమయ్యే, గ్రాంథిక పదాలను అలాగే వుంచి, అర్థం కావనుకున్న వాటిని వ్యావహారికంలోకి మార్చాము. బాల సాహిత్యం రచనలవారీగా సమగ్రంగా లేని లోపాన్ని ఈ మూడు భాగాలు తీర్చుతాయనుకుంటాను. ముందు తరాలకు తెలుగు భాష అభివృద్ధికి ఈ సంపుటాలు ఉపయోగపడాలని మా ఈ ప్రయత్నం. ఇంతకు ముందు వారి చాలా రచనలు పలుమార్లు చిన్న పుస్తకాలుగా ప్రచురణ పొందినవే, బాలబంధు రచనలను ఒకచోట చేర్చి ముద్రించటం ద్వారా వారి భావాలను అందుబాటులోకి తేవడమొక్కటే మా లక్ష్యం. ఒక జీవితకాలపర్యంతం పిల్లల గురించే కలవరించి, పలవరించిన మానవీయులు బి.వి.. వారి రచనలు కాలగర్భంలో కలిసిపోకుండా అక్షరాల వెనుక దాగిన అంతరంగాన్ని ఆవిష్కరించటమే మేం చేస్తున్న పని.

వాస్తవానికి ఇటువంటి పనిని విశ్వవిద్యాలయాలు చేపట్టాలి. అసలు విశ్వవిద్యాలయాల దృష్టిలో బాలలు, బాల సాహిత్యం ప్రాధాన్య, ప్రాముఖ్యాలు లేనేలేవు. ఇక బాలల గురించి పరితపించిన వ్యక్తుల శజయంతులు ఏం జరుపగలవు? ఇలాంటి విషయాలన్నీ ఆలోచించాకనే మా మార్గమేమిటో స్పష్టపడింది. అందుకే ఆయన శతజయంతి సంవత్సరంలో ఈ ప్రచురణ సాహసానికి పూనుకున్నాం.

'ఒక మంచి పనిచేసి ఊరుకో, దాని బాగోగులు ఇతరులు చర్చించుకుంటారు' అన్నాడు పైథాగరస్. మేం చేస్తున్న పని మంచిదనే భావిస్తున్నాం. బాగోగులు నిర్ణయించాల్సినది పాఠకులు.

ఈ రచనల ప్రాధాన్యం, విలువ, ప్రయోజనమేమిటో వివేకవంతులు పరిశోధకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తప్పక గుర్తిస్తారని మా ప్రగాఢ విశ్వాసం.

తెన్నేరు 

**దేవినేని మధుసూదనరావు**

ఆగస్టు 15, 2013

(దేవినేని సీతారావమ్మ ఫౌండేషన్)

బి.వి. రచనల కాపీలను అందించటంలోను, వారిమీద వ్యాసాలను రాసి సహకరించి నన్ను ప్రోత్సహించిన ఈ క్రింది వారందరకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

శ్రీయుతులు వెలగా వెంకటప్పయ్య, అలపర్తి వెంకట సుబ్బారావు, డి సుజాత దేవి, ఈదుపల్లి వెంకటేశ్వరరావు, యెర్నేని వెంకటేశ్వరరావు, హెచ్.ఆర్. చంద్రం, తాతా రమేష్‌బాబు, నూతలపాటి రాఘవరావు, పన్నాల సుబ్రహ్మణ్య భట్టు, అండవల్లి సత్యనారాయణ, యస్.యస్.లక్ష్మి, రావెళ్ళ శ్రీనివాసరావు, నన్నపనేని మంగాదేవి, రావెల సాంబశివరావు, అక్కినేని నాగేశ్వరరావు, రెడ్డి రాఘవయ్య, పి. చంద్రశేఖర్ అజాద్, చొక్కాపు వెంకటరమణ, ధనవరపు నరసింహారావు, నరిశెట్టి ఇన్నయ్య, కళాప్రపూర్ణ అవసరాల అనసూయాదేవి (వింజమూరి), ఎమ్.ఎస్.వి.సత్యనారాయణ, మండవ శ్రీరామమూర్తి, కృష్ణాబాయి, డా॥ రమాబాల.

ఈ సమగ్ర సాహిత్యానికి ఏ ఒక్కరూ సంపాదకులుగా లేరు. కాని సంస్కరించటంలోను, సలహాలు ఇవ్వటంలోను చాలామంది ఉన్నారు. వారందరు నా దృష్టిలో సంపాదకులే. ఏమైనా తప్పులుంటే అవి నావే కాని వారెవరివీ కావు. బాధ్యత అంతా నాదే, సాధ్యమైనంత శ్రద్ధ తీసుకున్నా.

బివి పుస్తకాల పునర్ముద్రణలో, ప్రూఫులను దిద్దటంలోను, సలహాలను ఇవ్వటంలోను నాతో సహకరించిన ఈ క్రింది వారందరకు నేను ఎంతో రుణపడి వున్నాను.

శ్రీయుతులు హెచ్.ఆర్.చంద్రం, డి.సుజాతాదేవి, రెడ్డి రాఘవయ్య, రావెళ్ళ శ్రీనివాసరావు, రావెల సాంబశివరావు, నూతలపాటి రాఘవరావు, పి. వెంకటరంగాచార్యులు, యమ్. కె. దేవకి, అత్తలూరి నరసింహారావు, ఆర్. సీతారామారావు, మోదుగుల రవికృష్ణ, ఎ.ఎ.వి. ప్రసాదు.

బి.వి. వారసులైన పెద్దకుమారుడు (లేటు) శ్రీ బి.వి. సుబ్బారావు, భార్య, లక్ష్మీ సరస్వతి వారి కుమార్తె కల్పనా దీప్తి మరియు రెండవ కుమారుడు (లేటు) మల్లిఖార్జునరావు కుమారుడు కృష్ణచైతన్య ఈ సమగ్ర సాహిత్యాన్ని ముద్రించుకోవడానికి అనుమతి ఇచ్చినందుకు నా మనఃపూర్వక ధన్యవాదాలు. వీరితో మాట్లాడి నాకు వారి అనుమతి పత్రాలను అందచేసిన నా మిత్రులకు సదా రుణపడి వున్నాను.

బి.వి. పుస్తకాలను కంప్యూటర్‌లోకి తీసుకురావటానికి, వాటిని చక్కగా ముద్రించిన శ్రీశ్రీ ప్రింటర్స్ వారికి నా ధన్యవాదాలు.

జనవరి 03, 2013 న ఈ సమగ్ర సాహిత్యాన్ని భావి తరాలకు అందించాలనే తపనను నాతో పంచుకుని, ఆద్యంతము నేనున్నాను అని నా వెన్నుదన్నుగా నిలబడి ప్రతి విషయములో సూచనలను, సలహాలను, పనిని పంచుకోవటంలోను శ్రీ పన్నాల సుబ్రహ్మణ్యభట్టు గారి పాత్ర మరువలేనిది.

నేను చేపట్టిన ఈ పనికి అడ్డు చెప్పకుండా, సహనంతో నన్ను అర్థం చేసుకుని నన్ను ప్రోత్సహించిన నా శ్రీమతి జయశ్రీకి ఏమని చెప్పాలి అభినందలు.

నేను, నాకు సహకారాన్ని అందించిన కొంతమంది మిత్రులను మరచిపోయి ఉండవచ్చు. వారందరికి కూడ నా ధన్యవాదాలు.

బి.వి. సమగ్ర సాహిత్యం ఎక్కువ మంది బాలలకు చేరాలని, చేరుతుందని నా ఆశ, కోరిక. తెలుగుభాష అంతరించి పోదని, దాని స్థానాన్ని ఎవరు విస్మరించలేరని, బి.వి.యే చెప్పినట్లు

మేం బాలలు, మేము
తెలుగు పిల్లలం
వెలుగు పిల్లలం
తెలివి తేటలెన్నో కలిగి
మెలగుపిల్లలం
అని రుజువు చేయాలని, చేస్తారనే నమ్మకం నాకుంది....

**– దేవినేని మధుసూదనరావు**

# కథలు


| | | |
|---|---|---|
| 1. | బంగారు పిచ్చుక | 7 |
| 2. | గిరిజ అమ్మమ్మ | 10 |
| 3. | అన్నీ చెప్పిన చిన్ని గాథ | 12 |
| 4. | పాణి మామయ్య | 16 |
| 5. | గడియారం | 20 |
| 6. | న్యాయం | 23 |
| 7. | రాజు బాబు | 25 |
| 8. | పాలపిట్ట – ఈక | 29 |
| 9. | పాటల – 'ఫ్లూ' | 33 |
| 10. | మమకారం | 39 |
| 11. | పాలబడి | 42 |
| 12. | బాల రాజ్యం | 48 |
| 13. | పేను – పెసరచేను | 50 |
| 14. | అడవి బడి | 51 |
| 15. | భీమసేనుడు | 53 |

# 1. బంగారు పిచ్చుక

ఏ నాటిదో ఈ కథ.

అనగనగా ఒక బంగారు పిచ్చుక ఉండేది. అది పట్టునారతో ఒక చక్కని గూడు అల్లుకొని అందులో మెత్తని ఈకలు పరుచుకొని ముద్దయిన రెండు ముత్యాల గుడ్లు పెట్టుకుంది.

ఒకనాడు పిచ్చుక మేతకు వెళ్ళడం చూచి, పక్క నున్న పల్లెటూరి కుర్రవాడు ఒకడు మెల్లగా వచ్చి, ఆ గూటిని గుడ్లతో సహా దొంగిలించుకు పోయాడు.

పిచ్చుక తిరిగి వచ్చి చూచుకొంది. గూడులేదు. గుడ్లు లేవు. గోడుగోడున ఏడ్చింది. కష్టపడి అల్లుకొన్న గూడూ, కన్న గుడ్లూ పోతే ఏడవదూ మరి?

కనబడిన అందరినీ అడగడం మొదలు పెట్టింది పిచ్చుక... “నా గూడు దొంగిలించారా? నా గూడు దొంగిలించారా?” అని. అలా అలా తిరిగే కుక్కపిల్ల నడిగింది. “నా గూడు దొంగిలించావా?” అని. ‘కుయ్యో మొర్రో నే నెరుగను’ అంది కుక్కపిల్ల. ఆడుకొనే ఆవుదూడ నడిగింది పిచ్చుక “నా గూడు దొంగిలించావా?” అని. “అయ్యో! అంబా! నే నలాంటి పని ఎప్పుడూ చెయ్యను” అంది ఆవుదూడ.

తరువాత పిచ్చుక తుమ్మెద నడిగింది, తూనీగ నడిగింది. చెరువునడిగింది, చెట్టునడిగింది, పువ్వు నడిగింది, పిల్లకాల్వ నడిగింది. “నా గూడు దొంగిలించారా?” అని. “రామ రామ అలాంటి దొంగపని మే మెన్నడూ చెయ్యం” అన్నారు వాళ్ళంతా.

ఇక చేసేదేమీ లేక పిచ్చుక కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. పిచ్చుక ఏడ్పు విని కుక్కపిల్ల, ఆవుదూడ, తుమ్మెద, తూనీగ, చెరువు, చెట్టు, పువ్వు, పిల్లకాలవ ఎంతో జాలిపడి, “పిచ్చుకమ్మా! ఏడవకు. నీ గూడు దొంగిలించిన దొంగను పసికట్టి తెస్తాం” అన్నారు.

“దొంగను ఎలా పసికట్టగలరు?” అని అడిగింది పిచ్చుక.

“దొంగైతే నా ముందుకే రాడు” అంది కుక్కపిల్ల.

“నా వెనక్కే రాడు” అంది ఆవుదూడ.

“నా రొద విని చెదరగొట్టడు” అంది తుమ్మెద.

“నన్ను పట్టుకొని బాధపెట్టడు” అంది తూనీగ.

"నా గట్టునే నడవడు" అంది చెరువు.

"నా నీడనే నిలవడు" అంది చెట్టు.

"నన్ను తుంచి వాసన చూడడు" అంది పువ్వు.

"నన్ను దాటిపోడు" అంది పిల్లకాలువ.

"ఎందుచేత?" అని అడిగింది మళ్ళీ పిచ్చుక.

"దొంగనన్న బెంగచేత. దొరికితే శిక్షిస్తామన్న భయంచేత" అన్నారు వాళ్ళంతా.

పిచ్చుకమ్మ వాళ్ళ దయ కెంతో కృతజ్ఞత తెలిపింది.

"దొంగను పట్టాలి! పట్టితీరాలి!!" అని వాళ్ళు దిక్కులు పిక్కటిల్లేలాగ మూడుసార్లు గట్టిగా కేకలు వేశారు.

గూడు దొంగిలించుకు పోయిన కుర్రవాడు వాళ్లింటిలో ఒక మూల ఉన్నాడు. ఈ కేకలు విన్నాడు. కంగారు పడ్డాడు. తన గుట్టు దాగదని భయపడ్డాడు. చేసిన పని చాలా చెడ్డదని కూడా గ్రహించాడు. 'ఏమి చెయ్యడమా?" అని ఒక నిమిషం ఆలోచించాడు. చేసిన తప్పు దిద్దుకోవడానికి, తీసిన గూడును తీసినచోటే గప్‌చిప్ మనకుండా పెట్టిరావడానికి నిశ్చయించుకున్నాడు.

కుర్రవాడు పిచ్చుకగూడు చేత్తో పుచ్చుకొని, దొడ్డి దారిని పిల్లిలాగ మెల్లగా వెళ్ళి తీసినచోటునే పెట్టి, తిరిగి వస్తున్నాడు. దారిలో పిచ్చుక ఎదురయింది. దాన్ని చూడగానే అతనికి గుండె గతుక్కుమంది. మెల్లగా ధైర్యం తెచ్చుకొని, గొంతుక సర్దుకొని "పిచ్చుకమ్మా! నీ గూడూ గుడ్లూ దొంగిలించింది నేనే. నిజం చెపుతున్నా. వాటిని తీసినచోటే పెట్టివస్తున్నా. కోప్పడకు. ఎవరికీ నా మీద కోపం కలగకుండా చూడు" అని బ్రతిమాలడం ప్రారంభించాడు.

ఆ కుర్రవాని మాటలు విని పిచ్చుక ఆశ్చర్యపడింది. ఆనందపడింది. "అయ్యో నా బుజ్జితండ్రీ! నీ తల్లి కడుపు చల్లగుండా. నిజం చెప్పిన నీ మీద ఎవరికైనా కోపం కలుగుతుందా? గౌరవం కలుగుతుందిగాని" అంటూ తుర్రున ఎగిరి వెళ్ళి తన గూటిని గుడ్లను సురక్షితంగా ఉండడం చూచింది. పట్టలేని సంతోషం పొందింది.

అక్కడ నుంచి పిచ్చుక పరుగున పోయి, "కుక్క పిల్లా! ఆవుదూడా! తుమ్మెదా! తూనీగా! చెరువూ! చెట్టూ! పువ్వూ! పిల్లకాలవా! విన్నారా ఈ మాట? నా గూడూ గుడ్లూ దొరికినాయి. తీసుకువెళ్లిన ఒక బుజ్జి నాన్న తిరిగి తీసుకువచ్చి ఇచ్చాడు. అతడు దొంగకాడు; దొడ్డనిజాయితీ కలవాడు. మీ రెవరూ అతని మీద ఆగ్రహించకండి. మీరెవరూ శ్రమపడి వెతకడానికి బయలుదేరనక్కరలేదమ్మా" అని మైమరచి చెప్పడం ప్రారంభించింది.

అంతా ఆ మాటలు విన్నారు. "అంత బుద్ధిమంతుడైన బుజ్జివాణ్ణి ఒకసారి ఇక్కడకు తీసుకురా. మేమూ చూస్తాం. ఆనందిస్తాం" అన్నారు.

పిచ్చుకమ్మ బయలుదేరింది. ఒక పిలుపు పాట పాడుకుంటూ----

*"రావయ్య నా బుజ్జి*
*రావయ్య తండ్రీ!*

*నిజము చెప్పిన నీకు*
*నిండు దీవెనలు !*
*తప్పు చేసినవారు*
*ఒప్పుకుంటార ?*
*నిజము ఘనతెరిగినా*
*నీకె తగుగాక !*
*మా వారలందరూ*
*మంచి గౌరవము*
*నీ కీయ దలచారు*
*నిక్కముగ, రమ్ము."*

పిచ్చుకమ్మ ఆ కుర్రవాణ్ణి తన మిత్రులందరికీ చూపించడానికి ఆహ్వానించి తోడితెచ్చింది. అందరూ అతని చుట్టూ చేరారు.

కుక్కపిల్ల ఆవుదూడ చెంగుచెంగున వాని చుట్టూ ఆనందంగా గంతులువేశాయి. తుమ్మెద జుమ్మని గానం చేసింది. తూనీగ పైన ఒయ్యారంగా నాట్యం చేసింది. చెరువు పండు ముత్తయిదువులా నిండుగా మురిసి చూచింది. చెట్టు నిలబడి నీడనిచ్చి ఆదరంగా చూచింది. పువ్వు కలకల నవ్వి కమ్మని సువాసన విరజిమ్మింది. పిల్లకాలువ ఉల్లాసంగా ఉరుకుతూ పక్కనే ప్రవహించింది. పిచ్చుకమ్మ ఆపుకోలేని ఆవేగంతో ఆనందాశ్రులు రాల్చింది.

అందరూ కలిసి ఆ కుర్రవాణ్ణి.

*"అందుకో ఓ బుజ్జి*
*అందాల బాలా!*
*మా హృదయ కుసుమాల*
*మంచి ఒక మాలా!*
*నిజము చెప్పిన నీకు*
*నిండు దీవెనలు*
*కలకాల మీ గాథ*
*ఇలను వర్ధిల్లు."*

అని కీర్తించాయి.

# 2. గిరిజ అమ్మమ్మ

అదొక చిన్నవూరు. అందంగా వుంటుంది. వెడల్పు తక్కువ. పొడవు ఎక్కువ. అక్కడి పిల్లల కది పెద్ద వూరుగానే కనబడుతుంది. ఊళ్లో పెద్ద ఇళ్లూ, చిన్న గుడిసెలూ ఉన్నాయి. పెద్దచెట్లూ, చిన్న మొక్కలూ ఉన్నాయి. ఆ యిళ్లూ, ఆ చెట్లూ అలా వుండడం ప్రకృతి సహజమే అనుకుంటారు అక్కడున్న పెద్దవాళ్లలో చాలామంది.

ఊరు చిన్నదైనా చూడడానికి అందంగానే ఉంది. ఆ వూళ్లో ఒక చిన్న పాప ఉంది. పేరు గిరిజ. వయసు ఆరేళ్ళు. బొద్దుగా బంతిలాగ ఉంటుంది. గుండ్రని ముఖం. పెద్దకళ్లు. చిరునవ్వుతో వుండే చిన్ని నోరు. గిరిజ చాలా చురుకైన పిల్ల. ఎప్పుడూ సంతోషంగా చలాకీగా ఉంటుంది.

గిరిజ అమ్మమ్మగారి వూరూ అదే. గిరిజ ఆ వూళ్లోనే పుట్టింది. వాళ్ళ అమ్మా అక్కడే పుట్టింది. వాళ్ల అమ్మమ్మ కూడా అక్కడే పుట్టి ఉంటుందని గిరిజ నమ్మకం. అంతెందుకు, ప్రపంచంలో ఉన్నవాళ్ళందరూ ఎప్పుడో ఒకప్పుడు ఆ వూళ్లోనే పుట్టివుంటారని గిరిజ  గట్టి నమ్మకం.

గిరిజ అమ్మమ్మ పేరు గవరమ్మ. గవరమ్మ పేరే మనమరాలి దగ్గరకు వచ్చేటప్పటికి గిరిజగా మారి వుంటుంది. గవరమ్మకు గిరిజ అంటే పంచప్రాణాలు. డెబ్భైఏళ్లు దాటుతున్న పండుముసలి అయినప్పటికీ గవరమ్మ ఓపిగ్గా వుండి తన పనులన్నీ తానే చేసుకుంటుంది.

అమ్మమ్మగారి ఇల్లు వూరికి ఆ చివర. గిరిజ ఇల్లు వూరికి ఈ చివర. రోజు కొకసారైనా గిరిజ అమ్మమ్మ గారి ఇంటికి వెళ్ళి రాకుండా వుండదు. అమ్మ ఇచ్చిన తాయిలం అమ్మమ్మకు, అమ్మమ్మ ఇచ్చింది అమ్మకు, అటు ఇటు ఇస్తూ, తెస్తూ ఆసులో కండిలాగ తిరుగుతూ వుంటుంది. అమ్మకు, అమ్మమ్మకు గిరిజ అంటే అల్లారుముద్దు. వాళ్లు చెప్పిన పనులన్నీ చేస్తూ వుంటుంది. చేస్తూ ఉన్నందుకు వాళ్ళు గిరిజకు తినడానికేదో పెడుతూ వుంటారు.

ఒకనాడు గిరిజ చిన్న మూట భుజాన మోసుకుంటూ అమ్మమ్మ గారింటికి వస్తోంది. అల్లంత దూరాన ఉండగానే అమ్మమ్మ చూసింది. చప్పున ఎదురువెళ్ళి మూటను ఒక చేత్తో, ముద్దుల మనుమరాలిని మరొక చేత్తో తీసుకుంది. "నా చిట్టితల్లీ! ఇంత బరువు మోయగలిగావుటే? భుజాలు నొప్పి పెట్టలేదమ్మా?" అని అడిగింది. "లేదమ్మమ్మా!" అని ఒయ్యారంగా చేతులు తిప్పుకుంటూ జవాబు చెప్పింది గిరిజ.

ఇద్దరూ కిలకిల నవ్వుకున్నారు. లోపలికి వెళ్ళారు.

ఆ దినమంతా గిరిజ అమ్మమ్మతోనే వుంది. అమ్మమ్మతోనే తింది. రాత్రి పుచ్చపువ్వులాంటి వెన్నెట్లో అమ్మమ్మ పక్కలోనే పడుకుంది. అమ్మమ్మ చెప్పిన కాకి, నక్క, తాబేలు కథలు ఆప్యాయంగా వింటూ 'అమ్మమ్మా! కాకీ, నక్కా ఆటికి మాట్లాడ్డం వచ్చా?' అని ప్రశ్నించింది. "ఆ కాలంలో అన్నీ మాట్లాడేవేనమ్మా. అది సత్తెకాలం. ఈ నాడైతే అన్నీ విడ్డూరంగా మారిపోయాయి." అని జవాబు చెప్పింది అమ్మమ్మ.

కాలం తీరిన అమ్మమ్మ, కాలం తీరాన వున్న మనుమరాలితో కమ్మకమ్మగా ఎన్నో వూసులు చెప్పుకుంది. “తల్లీ! నువ్వు రోజురోజుకీ యించక్కగా పెద్దదానవై పోతున్నావు. నేను ముసలి వరుగునై పోతున్నా. అయినా బెంగలేదు. నీలో నన్ను చూసుకుంటున్నా. నేనూ చిన్నప్పుడు నీలాగ బొద్దుగా, ముద్దు ముద్దుగా వుండేదాననటమ్మా” అంటూంటే గిరిజ ముచ్చటపడుతూ వింది. తరువాత కొంతసేపటికి నిద్రపోయింది. గవరమ్మ కూడా చాలా పొద్దుపోయేవరకు కృష్ణా, రామా అనుకుంది. తరువాత తానూ నిద్రపోయింది.

తెల్లవారి అమ్మమ్మ, మనుమరాలిని లేపి పళ్లుతోమి, ముఖం కడిగి, స్నానం చేయించి చద్ది పెట్టింది. తిన్న తరువాత తన పనుల కడ్డం లేకుండా అమ్మమ్మ మనుమరాలి కొక అట్టుముక్క నిచ్చి పెరటిలో తిన్నెమీద తింటూ కూర్చోమని పంపించింది.

అట్టుముక్క తింటున్న గిరిజకు దగ్గరగా చేరి చిన్నవీ పెద్దవీ కాకులు చెట్ల మీద వాలిన రంగురంగు పిట్టలూ చూస్తున్నాయి. కూస్తున్నాయి. గిరిజ వాటితో ముచ్చటిస్తూ అట్టు ముక్కను కొంచెం కొంచెం తుంచి వాటికి వేస్తోంది.

పెద్ద కాకులన్నీ చిన్నవాటిని నెట్టివేస్తూ టక్కు టక్కున అట్టు ముక్కలను ముక్కుతో అందుకొని తింటున్నాయి. చిన్నవాటి కేమీ దొరకనియ్యడంలేదు. అది చూచి గిరిజ “ఛీ! పాడు ముండల్లారా! చిన్నవాటి కందనియ్యకుండా అంతా మీరే తింటున్నారు, కొడతా!” అంది.

“బలమున్న పెద్ద పక్షులు బలంలేని చిన్న పక్షులను అవతలికి తోసివేసి అంతా తామే తింటవన్న లోకం పోకడ ఆ పసికూన కేమి తెలుసు!”

ఇంతలో ఒక వింతపిట్ట నిమ్మచెట్టు మీద వాలి కమ్మగా కూయడం ప్రారంభించింది. అది విని ఆ పాప “అబ్బా! నీకు పాడటం వచ్చా? పాడు. అట్టుముక్క పెడతా” అంది. అప్పుడే లోపలినుంచి అమ్మమ్మ “చిట్టి తల్లీ! రా” అని పిలిచింది. అన్నీ మరిచి గిరిజ బుడిబుడి నడకతో లోపలికి వెళ్ళింది.

చేసిన పిండివంటకాలు ఒక చిన్న మూటలో కట్టి అమ్మమ్మ గిరిజ భుజానపెట్టి “తల్లీ! ఈ మూట పదిలంగా తీసుకువెళ్లి అమ్మకు యియ్యి. ఎక్కడా ఆగకు. దిక్కులు చూడకు. తిన్నగా ఇంటికి వెళ్ళు ” అని కొంతదూరం సాగనంపింది. తిరిగి వెళ్ళే మనుమరాలివంక అదే చూపు చూస్తూ గవరమ్మ ఇలా అనుకుంటోంది

“నా చిట్టితల్లి వస్తుందంటే ఆనందం. వచ్చి వెళ్ళి పోతూ వుంటే చెప్పలేని ఆవేదన. వచ్చి యిక్కడున్నంత సేపూ నాకు నిండుగా పండుగ్గా ఉంటుంది. వెళ్ళిపోతూ వుంటే నాలో అంతా వెలితి అయినట్లు, చీకటి అయినట్లు వుంటుంది. బెంగగా వుంటుంది. నా చిట్టి తల్లిలో నన్ను చూచుకుంటూ కాలం వెళ్ళబుచ్చుకుంటూ ఉంటున్నా” అని అలా ఆలోచనలోపడ్డ అమ్మమ్మ కళ్ళ నుండి రెండు నీటిచుక్కలు మిలమిల మెరుస్తూ నేలమీద రాలినవి.

# 3. అన్నీ చెప్పిన చిన్ని గాథ

'అన్నీ!' అని పిలుస్తారు నన్ను. అంతా అలా పిలవరు. తాతయ్య 'నన్నీ!' అంటారు. అమ్మమ్మ 'బన్నీ' అంటుంది. తలొకలాగ పిలుస్తారు.

ఎందుకలా పిలుస్తారు అని అమ్మ నడిగితే 'అన్నీ' అంటే ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు పిలవొచ్చట. అప్పుడు నాకు అన్నీ అంటే తెలిసిందన్న మాట.

అమ్మ నన్ను ఏంపేరూ పెట్టి పిలవదు. సైగచేసి పిలుస్తుంది. అమ్మ సైగలన్నీ నాకు తెలిసిపోతాయి కూడా. ఇంకెవ్వరికీ తెలియవు.

ఒకసారి అమ్మ నావంక అలా చూసింది – 'రా' అన్నమాట. ఒకసారి ఇలా చూసింది. 'వద్దు' అన్నమాట. అప్పుడు నేను మా వెంకు, కాంతి, జాని, బుడి వాళ్ళతో ఆడుకోకుండా అమ్మదగ్గరకు వెళ్లిపోయా.

"ఇలా కూచో. ఈ బొమ్మల పుస్తకం చూసుకో" అంది అమ్మ. బొమ్మలన్నీ సైగలే చేస్తాయి! అమ్మలాగే చూస్తాయి. నాకన్నీ తెలిసిపోతాయి. అమ్మన్నా, బొమ్మలన్నా నాకు బోలెడంత ఇష్టం.

అమ్మ నన్ను ఎప్పుడూ కొట్టదు. తిట్టదు. అన్నీ ఇస్తుంది. అమ్మ చెప్పిందంతా చేస్తా. ఎందుకో అలా చేస్తానన్నమాట.

వెంకు మావయ్య లేడూ. వాడంటే నాకు బలేకోపం. అందరినీ ఏడిపిస్తాడు. నన్నూ ఏడిపిస్తాడు –

అన్నీ –బన్నీ
కొనలేని వన్నీ
మినప్పప్పు సున్నీ!

అని ఉడికిలిస్తాడు. నన్ను ఉడికిలిస్తుంటే అమ్మ కూడా చూసింది. మరి వూరుకుంది. ఎందుకో!

అమ్మ దగ్గిరికి మెల్లిగా వెళ్లా. వెంకు అలా వెళ్లి పోయాడులే. "అమ్మా! మావయ్య చూడవె! పాటకట్టి ఏడిపిస్తున్నాడూ" అన్నా.

అమ్మ కూడ ఒక బలే పాటకట్టి చెప్పింది.

*వెంకూ, పెంకూ*
*పెట్రోలు బంకూ*
*చేయమంటె జంకూ.*

అని 'నువ్వు కూడా పాడవే. మావయ్య పని అవుతుంది' అంది.

మావయ్య నన్ను ఉడికిలిస్తే, నేను మావయ్యని ఉడికిలించా. మావయ్య ఒకసారంటే, నేను రెండు సార్లు

అని ఉడికిలించా. అంటే బోలెడన్ని సార్లు అన్నానన్న మాట. ఉడికిలి ఉడికిలి మావయ్య కుక్కపిల్ల అయిపోయాడులే!

మొన్న ఒకసారి మా బుజ్జి కుక్కపిల్లని, ఏదో కుక్క కరవొస్తే, తోక యిలా పెట్టుకొని పారిపోయి వచ్చింది. ఇంట్లో మూల దూరింది. అలా మావయ్య ఓడిపోయి కుక్కపిల్ల అయ్యాడన్నమాట.

నేనూ, మావయ్యా ఇలా పాటకట్టి ఉడికిలించుకుంటుంటే అమ్మమ్మ వింది. 'ఏమిటా మాటలూ మీరూనూ' అని సాగదీసుకుంది. మాటలంట మాటలు, పాటలైతేనూ! అమ్మమ్మకి ఒక పాటా తెలియదుగా. గోడు.

తాతయ్య దగ్గరికి నేను వెళ్ళను. అసలు వాళ్లు కూడా ఎవరూ వెళ్ళరు. అమ్మమ్మ వద్దంటుంది. ఏదో రాసుకుంటారంట. ఎవళ్లో పెద్దవాళ్లు వచ్చి మాట్లాడతారంట. ఇంతమంది మేం ఉన్నాంగా! మాతో ఒకసారన్నా మాట్టాడరే తాతయ్య మరి? ఏమో నాకు తెలవదు.

రావుగారు వస్తే, అమ్మ 'నమస్తే' పెట్టింది. రావుగారంటే తెలుసా? బి.వి. గారు, పాటలు పాడరూ, ఆయన. బలేగా పాడతారులే, కాంతీ, జానీ, బుడి, నేనూ అంతా రావుగారి పాటలు వింటాం. రేడియో పాటలకంటే కూడా బలేగా ఉంటాయి. గమ్మత్తులు చెపుతారు. నవ్వుతారు. అందరినీ నవ్విస్తారు.

ఒకసారే, పందెం వేసుకున్నాం అందరం. నవ్వాం. మేమంతా ఓడిపోయాం. రావుగారే గెలిచారు. చాలాసేపు నవ్వారు.

అమ్మ నవ్వలేదు. అమ్మమ్మ నవ్వింది. తాతయ్య నవ్వారు. అమ్మ ఒక్కతే నవ్వలేదు.

అమ్మ నవ్వదు అసలు. ఎందుకో? ఒకసారన్నా నవ్వుతుందేమోనని చూస్తా. ఎప్పుడూ నవ్వదు.

రావుగారు ఎప్పుడన్నా వస్తారా, పెద్దవాళ్లతోనూ మాట్లాడుతారు. మాతోనూ మాట్లాడతారు. మాతోనే చాలా సేపు మాట్లాడతారు. అందుకే రావుగారంటే నాకెంతో ఇష్టం. పాటలు కూడా పాడతారుగా.

ఒకసారి నేను రావుగారికి నమస్తే పెట్టాను. అమ్మ కూడా చూసింది. ఆయన నన్ను చాలా మెచ్చుకున్నారు. "తల్లీ! ఎవరు చెప్పారమ్మా? ఎందుకమ్మా నమస్తే?" అని ముద్దు చేశారు. అమ్మ అందికదా "ఎవరు చెప్పారే రావు గారికి నమస్తే అనమని?"

అమ్మ నమస్తే అంటుంది కదూ, నేనూ నమస్తే అన్నాను. అలా అనడం నాకు ఇష్టమయిందీ!

అమ్మ అసలు నవ్వదు అని చెప్పాను కదూ! ఎప్పుడూ బెంగమొగం పెట్టుకుంటుంది. ఒకసారి అమ్మా, నేనూ ఉన్నాం నిమ్మచెట్టు పక్క, అప్పుడు అమ్మ ఏడ్చింది. చాలాసార్లు అలా ఏడ్చింది! 'ఎవరితోనూ చెప్పొద్దు' అంది. అసలు నేనెందుకు చెపుతాను, అమ్మ ఏడిస్తే ఎవరన్నా చెపుతారా ఎక్కడన్నా?

ఏడిస్తేనే కామోసు అమ్మ కళ్లు పెద్దగా అయినాయి. ఎప్పుడన్నా చాలసార్లు ఏడుస్తుంది కదూ! అద్దంలో నా కళ్లూ పెద్దగానే ఉన్నాయి. నేను కూడా ఇంత చిన్నగా ఉన్నప్పుడు ఏడ్చానట. అందుకని నా కళ్లూ పెద్దగా అయినాయి తెలుసా?

చిన్నప్పుడు నేను ఏడిస్తేను ఎత్తుకునేవారట. ఇప్పుడు నన్ను ఎవరూ ఎత్తుకోరు. అమ్మకూడా ఎత్తుకోదు. అసలు ఇప్పుడు నేను ఏడవను కదూ, అమ్మకు ఎత్తుకోడానికి తీరుబడి కూడా వుండదు. బోలెడన్ని పనులు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2294**

* * *